**ASSOCHAM IN THE NEWS**

**VAARTHA (Hyderabad)** **January 31, 2015**

# చిన్న తరహా పరిశ్రమలకు చేయూత

## అసోచామ్-ఐసిఎఐలు ఒప్పందం

**హైదరాబాద్, జనవరి 30:** దేశంలో చిన్నతరహా పరిశ్రమల పాత్ర కీలకమైందని, దేశ జిడిపిలో ఎనిమిది శాతం వాటా వారిదే ఉందని అసోచామ్ జాతీయ సెక్రటరీ జనరల్ డి.ఎస్.రావంత్ అన్నారు. చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వాటిపైప్రభుత్వం సైతం దృష్టిసారించాలన్నారు. అందులో భాగంగానే వారికి సహకరించాలన్న ఆలోచనతో ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అందులో భాగంగానే అసోచామ్-ఐసిఎఐలు కలిసి చిన్నతరహా పరిశ్రమలకోసం ఒకప్రత్యేక సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఐసిఎఐ అధ్యక్షుడు డా.ఎ.ఎస్.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 30మిలియన్ల ఎంఎస్ఎంఇలు ఉన్నాయని, వీటిలో 50వేల ఎంఎస్ఎంఇ యూనిట్లు ఎగుమతులు చేస్తున్నాయని వివరించారు. దీంతో పాటు 20మిలియన్ల ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఉన్నారని, వీటిలో 10మిలియన్ల మంది నాన్ స్కిల్డ్ ప్రజలు విధులు నిర్వహిస్తున్నారన్నారు. 500ఎంఎస్ఎంఇలలో కొత్త ఉత్పాదనలు వస్తున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా 46మిలియన్ల చిన్నతరహా పరిశ్రమల్లో 106మిలియన్ల మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారు దేశ ఆర్థికవ్యవస్థలో 45శాతం, 40శాతం ఎగుమతులు, ఒకమిలియన్ ఉద్యో గాలను కల్పిస్తున్నారని వివరించారు. అయితే ప్రస్తుతం తాము ఏర్పాటు చేసిన దీనిద్వారా చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థికంగా, టెక్నాలజీ, స్కిల్, అభివృద్ధి, పాలసీతో పాటు వివిధ రకాల సేవలను అందిస్తుందని తెలిపారు. కొత్త సేవలను పొందడంతో పాటు ఉన్న వనరులపై దృష్టిసారించి వాటిని సైతం అభివృద్ధి చేసేకునే విధంగా ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

